# బుద్ధి

కొండముది హనుమంతరావు

మాధవి అయిదోసారి వాచీ చూసుకుంది. ఆరున్నర అయింది టైము.

కొండచాటుకు వెళ్ళిపోయాడు సూర్యుడు. కొండ దిగువున నీడ. దూరంగా నీరెండ. గమ్మత్తుగ ఉంది వాతావరణం.

సిటీ బస్సు వచ్చింది కానీ ఆగకుండా వెళ్ళిపోయింది. ఇప్పటికి ఇది మూడవ బస్సు — ఖాళీలేక పోవటం. జనాభాతోపాటు రవాణా సౌకర్యాలు పెరగకపోవటం వలన ఏర్పడిన ఇబ్బందే ఇది! ఫస్ట్ షో జనంకూడా బయల్దేరుతున్నారు.


లాభం లేదనుకొని మాధవి రిక్షా ఎక్కింది. క్రితం రోజు సాయంత్రం రాధాకృష్ణ మాధవికి ఫోను చేశాడు.

"నిర్మల వైజాగ్ నుంచి వచ్చింది. రేపు ఆది వారం కదా. ఒకసారి మిమ్మల్ని ఇంటికి రమ్మంది."

మాధవి అక్కయ్య నిర్మల, రాధాకృష్ణ భార్య నిర్మలా క్లాసుమేట్స్. అంతేకాదు. వారిద్దరికీ మంచి స్నేహం కూడాను. ఆ కారణంచేత — ఆరు నెలల క్రితం మాధవి విజయవాడ ట్రాన్స్‌ఫరయి వస్తూంటే — నిర్మల అడ్రసు ఇచ్చి, వాళ్ళింటికి వెళ్ళమంది నిర్మల. నిర్మలకూ ఒక లెటరు వ్రాసింది— మాధవికి విజయవాడ కొత్తని, రూము చూసి పెట్టమని, కొంచెం కనిపెట్టి ఉండమని.

నిర్మల స్వతహాగా స్నేహశీలి. అందునా స్నేహితురాలు నిర్మల ఉత్తరం రాసి, మరీ పంపించింది. మాధవిని సొంత చెల్లెలుగా చూసుకుంది. రూమ్ దొరికేదాకా తన ఇంట్లోనే ఉంచుకుంది.

రూమ్ దొరికి మాధవి వేరే ఉంటున్నా—



వారంలో కోసారి ఇద్దరూ కలుస్తూనే ఉంటారు.

పదిహేను రోజుల క్రితం నిర్మల వైజాగ్ వెళ్ళింది. నిర్మల ప్రస్తుతం వైజాగ్‌లోనే ఉంది. వైజాగ్ వెళ్ళిన నిర్మల వచ్చిందని రాధాకృష్ణ మాధవికి ఫోన్ చేసి చెప్పాడు. అక్కయ్య కబుర్లేమిటో అని మాధవి బయలుదేరింది.

ఆరు గంటలకే చీకటి పడిపోయింది. డిసెంబరు నెల కదూ!

రిక్షా దిగి నిర్మల ఇంట్లోకి వచ్చింది మాధవి.

డ్రాయింగ్ రూమ్‌లో రాధాకృష్ణ కూర్చుని ఏదో మేగజైను చూస్తున్నాడు.

"నమస్కారమండీ" చేతులు జోడించి నమస్కరించింది మాధవి.

"రండి, కూర్చోండి" రాధాకృష్ణ ఎదురుగా ఉన్న సోఫా చూపించాడు మాధవికి.

నిర్మలకోసం మాధవి తరచూ వాళ్ళింటికి వచ్చినా, రాధాకృష్ణతో చనువు తక్కువ. రాధాకృష్ణ ఇంట్లో ఉండి ఇలాగే డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ఉంటే, మాధవి విష్‌చేసి లోపలికి వెళ్ళిపోతుంది. నిర్మలా, మాధవీ లోపలి గదిలో కూర్చుని మాట్లాడుకుంటూ కుంటారు. బేబీ ముద్దు మాటలు చెబుతూ మాధవి ఒడి దిగదు. అంతసేపూ రాధాకృష్ణ డ్రాయింగ్ రూమ్‌లోనే ఉంటాడు గాని ఇవతలికి రాడు. మళ్ళీ వెళ్ళేటప్పుడు మాధవి "వెళ్ళివస్తానండి" అని రాధాకృష్ణకు చెప్పి వెళ్ళిపోతుంది.

మాధవీ, రాధాకృష్ణల పరిచయం అంతవరకే—

కాని ఈ రోజు సోఫాలో కూర్చోగానేసరికి మాధవి బిడియపడ్డది.

"నిర్మల ..." మాధవి నిల్చొనే ఉన్నది.

"నిర్మల బాత్‌రూమ్‌లో ఉంది. స్నానం చేస్తున్నది. వస్తుంది కూర్చోండి. మాధవిని అక్కడే కూర్చోబెట్టాలని రాధాకృష్ణ ప్రయత్నం.

"లోపల బేబీ ఉందిగా— ఈ లోగా కబుర్లు చెపుతుంది."

రాధాకృష్ణ ఎదురుగా కూర్చోకుండా లోపలికి వెళ్ళాలని మాధవి ఉద్దేశం.

"బేబీ రాలేదు. వైజాగ్‌లో వాళ్ళ మామయ్యగారింట్లో ఉండిపోయింది."

ఇక తప్పలేదు మాధవికి రాధాకృష్ణ ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చొనక, ఆ పక్కనే ఉన్న కుర్చీలో కూర్చున్నది.

కూర్చున్నదేగాని చాలా ఇబ్బందిగా ఫీలవుతున్నది మాధవి.

రాధాకృష్ణ తనవైపే కొత్తగా చూస్తున్నాడు తనుకట్టుకున్నది దీపావళికి కొనుక్కున్న లేత నీలం రంగు పాలిస్టర్ శారీ. అక్కడక్కడ చిన్న చిన్న నారింజ రంగు చక్రాలు. "వచ్చిన నీ ఒంటికి ఈ చీరె ఎంత బాగుందో" అంటూ ఆడవాళ్ళే మెచ్చుకున ఈ శారీ మగవాళ్ళను ఆకట్టుకుంటుందంటే ఆశ్చర్యపడ నవసరం లేదు.

అయినా అలా రాధాకృష్ణ తనవైపు గుచ్చి గుచ్చి చూస్తుంటే — సిగ్గుపడ్డది మాధవి

పమిట చెంగు లాగి పూర్తిగా భుజం మీదకు కప్పుకుంది.



బింబ ప్రతిబింబాలు

చిత్రం, పి. వి. శి. వర్మ్మ [హైదరాబాదు]

ఇంకా నిర్మల రాలేదు.

ఇదెక్కడి స్నానంరా బాబూ! ఇంతసేపు చేస్తున్నది. వైజాగ్‌లో నీటె ఎద్దడి వచ్చిందా ఏమిటె?— అనుకుంటూ బిక్కు బిక్కుమంటూ కూర్చుంది మాధవి.

వాచీలోని నిముషాల ముల్లు అతి ప్రయాసమీద ముందుకు జరుగుతున్నది.

"వాట్ మిస్! అలా ఉలుకూ పలుకూ లేకుండా కూర్చున్నారు?"

మాధవిని మాటల్లోకి దించాలని రాధాకృష్ణ ప్రయత్నం.

"నిర్మల — స్నానం ... ఇంతసేపు చేస్తున్నదేమిటె?"

మనసులోని మాట అది. అంతే కాని అతనితో కలపాలనుకున్నది కాదు.

"అయిందేమో . . .లోపలికి వెళ్ళి చూడండి."

మాటలు కలపని మాధవిని ఇంట్లోకి పంపాలని రాధాకృష్ణ కోరిక.

రాధాకృష్ణ చూపుల నుంచి తప్పుకుని లోపలికి పోవాలని మాధవి ఆలోచన.

రోగి కోరిన మందూ అదే! వైద్యుడిచ్చినదీ అదే!

మాధవి లోపలికి వెళ్ళి గాలి పీల్చుకుంది.

ఒక అర నిమిషం స్వేచ్ఛగా గాలి పీల్చుకునేసరికి గుండె దడ తగ్గింది.

ఇంట్లో అలికిడి లేదు. పెరటి తలుపు వేసిఉంది. మరి నిర్మల బాత్ రూమ్‌కు ఎలా వెళ్ళింది? తలుపు గడియ తీసి, పెరట్లోకి చూసింది.

తలుపు బార్లా తీసి ఉన్న బాత్ రూమ్ — బోసి బోసిలా వున్నది.

మాధవి భయపడ్డది.

ఇదేమిటె — నిర్మల రాలేదా?

మరి రాధాకృష్ణ ఫోనువేసి మరీ చెప్పాడు—నిర్మల వచ్చిందని.

ఇంటికి వస్తే స్నానం చేస్తున్న దన్నాడు.

ఇదంతా అబద్ధమా?

ఎందుకోసం ఈ అబద్ధం?!

గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. తనకే వినిపిస్తున్నది ఆ శబ్దం.

డ్రాయింగ్ రూమ్ తలుపు వేస్తున్న శబ్దం.

ఏమిటె రాధాకృష్ణ ఉద్దేశం?

పక్క పోర్షనులో ఎవరూ లేరు. తాళం వేసి ఉంది. ఇంట్లో ఎవరూ లేకుండా చూసి తనని పిలిపించటంలో ఏమిటో ఉద్దేశ్యం?

డ్రాయింగ్ రూమ్ నుంచి లోపలి గదిలోకి వచ్చే గుమ్మానికి వేసిన కర్టెన్ తొలగించి తొంగిచూడబోయేసరికి — రాధాకృష్ణ ఆ గదిలోకి అడుగు పెట్టాడు.

"నిర్మల కన్పించలేదా మాధవీ?" వినయం నవ్వు వెనుకలోని దుర్బుద్ధిని ప్రతిధ్వనిస్తున్నది.

మాధవి, మబేరియా రోగిలా వణికిపోతోంది.

"మీరు ... మీరు ... చెప్పిందంతా అబద్ధం."

"అవును మాధవీ! అబద్ధమే. కాని నిజం చెప్తే నీవు రావుగా" దగ్గరకు రా సాగాడు రాధాకృష్ణ.

"అందుకని ... అందుకని ... ఇంతమోసం చేస్తారా?" ఉద్వేగంతో మాటలు రావటం లేదు మాధవికి.

"ఇది మోసం కాదు మాధవీ! మోహం. నీ మీద మోహం. నీ సౌందర్యం నన్ను ఆకట్టుకుంది. నీవు మొట్టమొదటిసారిగా మా ఇంటికి వచ్చావ్ ... ఆ రోజే నా మనసు పోగొట్టుకున్నా. నీ అందం రోజు రోజుకూ నన్ను పిచ్చివాడ్నిగా చేస్తున్నది. అందుకని ఈ రోజిన చిన్న అబద్ధమాడి నిన్ను పిలిపించాను" మీదమీదకు వచ్చాడు రాధాకృష్ణ.

"పిచ్చివాడిగా కాదు. పచ్చి కాముకుడిగా తయారయావు. సలక్షణమయిన భార్య ఉండగా ... కన్నె పిల్ల శీలాన్ని హరించే పరమ నీచుడిగా తయారయావు ..."

రాధాకృష్ణను విడిపించుకునేందుకు మాధవి పెనుగులాడుతున్నది. అయినా రాధాకృష్ణ ఆమెను ఆక్రమిస్తున్నాడు.

మాధవి గోళ్ళతో రక్కుతున్నది, పళ్ళతో కొరుకుతున్నది.

మాధవి మీద రాధాకృష్ణ జరుపుతున్న అకృత్యం కొత్త కాదు — యుగయుగాలుగా స్త్రీ పట్ల పురుషుడు జరుపుతున్న అఘాయిత్యమే ఇది! సీత, ద్రవుపతి, అనసూయ, అహల్య ... ఇటువంటి దవుర్జన్యానికి గురి అయినారు. కాని ...

ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది.

ఆ వెంటనే —'రాధాకృష్ణగారూ!" అని ఎవరో పేరు పెట్టి పిలవ సాగారు.

రాధాకృష్ణ ఉలిక్కిపడ్డాడు. పట్టు వదిలాడు.

మాధవి వూపిరి పీల్చుకుంది. జారిన పమిట సవరించుకుంది. రేగిన తల సరిచేసుకుంది.

గజేంద్రుడ్ని రక్షించడానికి వచ్చిన విష్ణుమూర్తిలా ఆ వచ్చింది ఎవరు? మనసులోనే నమస్కరించింది మాధవి.

"ఎవరూ!" అంటూ విసుగ్గా ముందు గదిలోకి వెళ్ళాడు రాధాకృష్ణ.

డ్రాయింగ్ రూమ్‌కు బిగించిన నెరవ్ మెష్‌కు వెనుకగా ఒక యువకుడు —

తెల్లని స్ట్రెచ్‌లాన్ బెల్‌బాటం పాంటు, అంత కన్నా తెల్లని టెరీన్ షర్టు ... నల్లని షూస్. చంకకి ఎర్రని ట్రావెలర్స్ బాగ్.

"గుడ్ ఈవెనింగ్ రాధాకృష్ణగారూ!" మెష్ అవతల నుంచే విష్ చేశాడు ఆ యువకుడు.

"మీరు ... మీరు ... రాధాకృష్ణ ఆ వచ్చి నతనిని గుర్తుపట్టలేక పోతున్నాడు.

"మిమ్మల్ని నే నెరుగుదును. కాని మీరు న న్నెరుగరు. అయినా నే నెవరో చెప్తే తెలుసుకోగలరు లెండి. తలుపు తీయండి చెప్తాను.

రాధాకృష్ణ అవాక్కయి పోయాడు.

"అదేమిటి? అలా నిల్చుండిపోయారు. మన చుట్టరిక మేమిటో, నేను వచ్చిన పనేమిటో లోపలికి వచ్చాక చెప్తానంటున్నా కదా. తలుపు తీయండి. రాధాకృష్ణగారూ!

చుట్టరికం అంటున్నాడు. వచ్చిన పని అంటు న్నాడు — రాధాకృష్ణకు తలుపు తీయక తప్పలేదు

ఆ యువకుడు లోపలకు వచ్చాడు.

లోపలకు వచ్చి తలుపు బోల్టు చేశాడు.

రాధాకృష్ణ బిత్తరపోయాడు.

"అదేమిటి అలా చూస్తున్నారు తలుపు వేసుకుని లోపల ఉండటం మీకు ఇష్టమేమో కదా! అందుకని తలుపు వేశాను. అదలా ఉంచండి. ప్రస్తుత విషయానికి వస్తే అయాం మిస్టర్ అనిల్. వర్కింగ్ ఇన్ నిమల్ .... వెరీ గ్లాడ్ టు మీట్ యూ దిస్ ఈవెనింగ్ — మిస్టర్ రాధాకృష్ణా!' అయి చాచాడు ఆ యువకుడు.

అయిష్టంగానే చేయి కలిపాడు రాధాకృష్ణ.

"నే నెవరో చెప్పాను కదా — ఇక నే వచ్చిన పనేమిటో చెప్తాను. లోపలికి పదండి.

రాధాకృష్ణ చెయి వదలకుండా లాక్కు వెళ్ళి నట్లుగా లోపలికి తీసుకుపోయాడు అనిల్.

ఆ ఇద్దరూ లోపలికి వస్తున్న అలికిడి విని— మాధవి పెరట్లోకి వెళ్ళిపోవాలని గబగబా నడిచింది. అది గమనించిన అనిల్ — ఆగండి లని అరుస్తూ, జేబులోంచి పిస్టల్ తీసి మాధవికి గురిపెట్టాడు.

పెరటి తలుపు గడితీయ తీయబోకయిన మాధవి పిస్టల్ చూసి దిగ్భ్రాంతి చెందింది. రాధాకృష్ణ పశువాంఛ నుంచి తప్పించుకున్నందుకు సంతోషి స్తూంటే ఇదేమిటి?

"మీరు ఇటు రావాలి! మాధవిని ఆజ్ఞాపిం చాడు అనిల్.

ఆ ఆజ్ఞాపనను ధిక్కరించే ధైర్యం లేకపోయింది మాధవికి. అడుగులో అడుగువేసుకుంటూ మధ్య గదిలోకి వచ్చింది.

"మిస్టర్ రాధాకృష్ణా! నేను వచ్చిన పనీ, మన చుట్టరికమూ మీ రీ పరికి గ్రహించే ఉంటారు. మర్యాదగా బీరువా తెరవండి" రాధాకృష్ణను హెచ్చ రించాడు అనిల్.

"ఏమిటా నీ ఉద్దేశ్యం? ఘరానాగా తలుపుతట్టి, పేరుపెట్టి పిలిచి, లోపలికి వచ్చి ఈ దవుర్జన్యం ఏమిటి?" రాధాకృష్ణ ధైర్యం తెచ్చుకుని ఎదిరిం నాడు.

రాధాకృష్ణ మాటలకు మాధవి ఆశ్చర్యపోయింది. తను చేసింది మాత్రం ఘరానాగాలేదూ! నిర్మల నైట్ బాగ్ నుంచి వచ్చింది, చిన్న రమ్మంటున్నది—అని ఫోన్ చేసి, వచ్చింతర్వాత తన మీద దవుర్జన్యం చేయబోలేదూ?

"అధిక ప్రసంగం వద్దు — రాధాకృష్ణగారూ! మర్యాదగా బీరువా తెరవండి. నా చేతిలో ఉన్నదేమిటో చూశారుగా ... ఎదురు మాటాడిన వారిని ఇది స్పేర్ చేయదు. ప్రాణం తీయటానికి వెనుకాడదు. యస్— హెవెన్ ది అల్మారా!"

ఎడంచేత్తో రాధాకృష్ణ కాలర్ పట్టుకున్నాడు. అనిల్.

'తాళం చెవులు లేవు" భయపడుతున్నాడు రాధాకృష్ణ.

"అబద్ధమాడకు" రాధాకృష్ణను ఒక్క తోపు బీరువా మీదకు తోశాడు అనిల్.

తనతోనా అబద్ధమాడి, ఆటలాడటానికి— రాధాకృష్ణ వంక అసహ్యంగా చూసింది మాధవి.

రాధాకృష్ణ బీరువా తెరుస్తున్నాడు.

"యస్ మేడమ్. ఈ లోగా మీ మెళ్ళో గొలుసూ, ఆ రిస్ట్‌వాచీ తీసి ఇలా ఈయండి."

మాట మాట్లాడకుండా మాధవి గొలుసూ, గడియారమూ ఇచ్చేసింది.

రాధాకృష్ణ బీరువాలో నుంచి రెండు వెండి కంచాలు, ఒక ఎర్ర రాళ్ళ నెక్లేసు, రెండు జతల బంగారు గాజులు తీసి ఇచ్చాడు.

అనిల్ తన ధనం దోచుకుంటున్నందుకు రాధా కృష్ణ బాధ పడి పోతున్నాడు.

రాధాకృష్ణ తన మానం దోచుకుంటున్నప్పుడు తనెంత బాధ పడిందో మాధవి మనసులో రాధా కృష్ణకు తగిన శాస్తి జరుగుతున్నది.

రాధాకృష్ణ, మాధవి ఇచ్చిన వస్తువులు చంకకు తగిలించుకున్న బాగ్‌లో వేసుకున్నాడు అనిల్.

"కాష్ లేదా?" గర్జించాడు అనిల్.

"లేదు" సన్నగా గొణిగాడు రాధాకృష్ణ.

'ఛీ అబద్ధాల పుట్ట. మూడు రోజుల నాడేగా జీతం వచ్చింది. కాష్ లేకుండా ఎలా ఉంటుంది? తీయ్. ." రాధాకృష్ణ జుట్టు పట్టుకున్నాడు అనిల్.

వణుకుతున్న చేతులతో ఎనిమిది వందల రూపా యల కాష్ తీసి ఇచ్చాడు. అదీ బాగ్‌లో పెట్టుకుని జిప్ లాగాడు అనిల్.

"థాంక్యూ, మిస్టర్ రాధాకృష్ణా! థాంక్స్ ఎలాట్ మేడమ్! అన్నట్లు మీరు. . ."

"నేను మిసెస్ రాధాకృష్ణ స్నేహితురాలిని. . ."

దెన్ థాంక్యూ ఫర్ యువర్ షేర్ మేడమ్. . రాధాకృష్ణగారూ. నేను వచిన పని సక్రమంగా జరిగింది. ఇక వెళుతున్నా. మీరు కేకలు వేసి ఆగం చేశారంటే ప్రాణాలు దక్కవు. బి కేర్‌ఫుల్." అనిల్ బెదిరించి, బయటికి వెళ్ళి, తలుపు బయట గడియ వేసి, గబగబా వెళ్ళిపోయాడు.

రాధాకృష్ణ వెళ్ళి పోతున్న అనిల్ వంక అసహా యంగా చూస్తున్నాడు. మాధవి రాధాకృష్ణను భయం భయంగా చూస్తున్నది—రాధాకృష్ణ తన మీద మళ్ళీ అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించడు కదా.

మాధవి మనసులోని మాటను గ్రహించాడో ఏమో, రాధాకృష్ణ.

"మాధవీ! భయపడకు. అలా కూర్చో. బుద్ధి గడ్డి తిని నీ కన్యాయం చేయ తలపెట్టాను. ఈ దుర్బుద్ధి ఎందుకు కలిగిందో నా కర్థం కావటం లేదు. వాడెవడో కాని నాకు మహా బాగా బుద్ధి చెప్పాడు. నాకు బుద్ధి వచ్చింది. ఇక నా జన్మలో ఇటువంటి బుద్ధి తక్కువ పని చేయను. . . కూర్చో, మాధవీ... నీ మీదు మీద నీకు నమ్మకం కుదరలేదా?"

మాధవి కుర్చీలో కూలబడ్డది మారు మాట్లాడ కుండా.

"కొంచెం నేను అలా కూర్చుని తేరుకో మాధవీ. ఎవరయినా రోడ్డుంట వెళుతుంటే కేక వేస్తాను. గడియ తీస్తారు. వెళ్ళి పోదువు కాని. . ."

రాధాకృష్ణ తలుపు దగ్గర నిలుచుని చూస్తున్నాడు ఎవరయినా కనిపిస్తే పిలుద్దామని.

ఇంతలో రిక్షా ఒకటి వచ్చి ఇంటి ముందాగింది.

అందులో నుంచి నిర్మల దిగి, బేబీని దింపు తున్నది.

రాధాకృష్ణ, మాధవి ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. *

